
వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
నిజామాబాద్ శనివారం 12 జూలై 2025
వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 350
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం

న్యూఢిల్లీ: హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు దిల్లీలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను భాజపా ప్రభుత్వం హరిస్తోందన్నారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. 2016లో యూనివర్శిటీ- యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్శిటీ- వద్ద రామచందర్‌రావు ఆందోళన చేశారని గుర్తుచేశారు.



### బీసీ బిల్లును వ్యతిరేకిస్తే

## న్యాయపరంగా పోరాడాలి

హైదరాబాద్, బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని ఎవరైనా కోర్టుల్లో సవాల్ చేస్తే న్యాయపరంగా ప్రభుత్వం గట్టిగా పోరాడాలని బీసీ సంఘాలు సీఎం రేవంత్‌రెడ్డిని కోరగా.. ఆయన సానుకూలంగా స్పందించారని ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ వర్గాల కోసం చేసే పోరాటంలో తమకు అండగా నిలవాలని బీసీ సంఘాల నేతలను సీఎం కోరారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీసీ సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో బీసీ సంఘాల నాయకులు జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసానికి వచ్చి రేవంత్‌రెడ్డిని కలిశారు.

బీసీల పోరాటం వల్లే రిజర్వేషన్లు: ఆర్.కృష్ణయ్య 'స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం చరిత్రాత్మకం. ఇది బీసీల పోరాట విజయం. అన్ని పార్టీలు, కులాలు, సంఘాల సహకారంతోనే ఇది సాధ్యమైంది' అని కృష్ణయ్య పేర్కొన్నారు.

బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో బీసీ కుల, యువజన, విద్యార్థి, మహిళా సంఘాల సమావేశం నిర్వహించారు.

## హిందుత్వ రక్షణకే బిజెపిలో చేరా



హైదరాబాద్: గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పందించారు. హిందుత్వాన్ని రక్షించాలనే లక్ష్యంతో బీజేపీలో చేరానని.. ఏ పదవి, అధికారం ఆశించి రాజీనామా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. చివరి శ్వాస వరకు హిందూ సమాజ హక్కల కోసం తన గళం వినిపిస్తూనే ఉంటానని రాజాసింగ్ ట్వీట్ చేశారు.సరిగ్గా 11 సంవత్సరాల క్రితం నేను భారతీయ జనతా పార్టీలో చేరాను. ప్రజలకు సేవ చేయడం, దేశానికి సేవ చేయడం, హిందుత్వాన్ని రక్షించడం అనే లక్ష్యంతో నేను బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నాను. బీజేపీ నన్ను నమ్మి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు గోషామహల్ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. ఇందుకు బీజేపీ నాయకత్వానికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నా రాజీనామాను ఆమోదించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేయాలనే కలతో పగలు, రాత్రి పని చేస్తున్న లక్షలాది మంది బీజేపీ కార్యకర్తల బాధను నేను ఢిల్లీకి తెలియజేయలేకపోవచ్చు.

## 'అయ్యా రేవంత్.. 400 ఏళ్ల కింద కట్టిన ప్రాజెక్టులు నీవేనా?'



బీఆర్‌కే భవన్: దేశానికి స్వాతంత్ర్యం రాకముందు కట్టిన ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి ఖాతాలో వేసుకున్నారని ఎద్దేవా చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. నీళ్ల విషయంలో కాంగ్రెస్ తెలంగాణకు అన్యాయం చేసింది. 50ఏళు గా కాంగ్రెస్ పార్టీవి.. అవే మోసాలు, అవే అబద్ధాలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న చెప్పినవన్నీ అబద్ధాలేనని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు చెప్పినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా? అని ప్రశ్నించారు.మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు బీఆర్‌కే భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ..'ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు.. కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సీఎం రేవంత్‌కు అవగాహన లేదని బాధతో చెప్తున్నా. 299 టీఎంసీల పేరుతో శాశ్వత ఒప్పందం అని సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డికి చేతకాక కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీఎంసీలు ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారు.

**చంద్రబాబుకు ?గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారా..**

శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే సెక్షన్-3పై ఎందుకు పోరాటం చేస్తారు?. సెక్షన్-3 విషయంలో ఉమా భారతి, గడ్కరీని కలిశారు.

## తెలంగాణలో

### కొత్త రేషన్‌కార్డుల జారీకి ముహూర్తం ఖరారు



హైదరాబాద్: తెలంగాణలో కొత్త రేషన్‌కార్డుల జారీకి ముహూర్తం ఖరారైంది. ఈనెల 14న తుంగతుర్తిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించను న్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.4లక్షల కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేయనున్నారు. దీని ద్వారా 11.30లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్రంలో గత ఆరు నెలల్లో 41 లక్షల మందికి ప్రభుత్వం కొత్తగా రేషన్ పంపిణీ చేసింది. త్వరలో పంపిణీ చేయనున్న వాటితో కలిపి రేషన్‌కార్డుల సంఖ్య 94,72,422కి చేరనుంది. మొత్తంగా 3.14కోట్ల మందికి లబ్ధి చేకూరనుంది.



2లో..

## మాదంతా టీమ్ వర్క్

అంతా కలిసి ముందుకు సాగుతున్నాం: భట్టి




2లో..

హిందీ నేర్చుకోవడంతో లాభమే తప్ప నష్టం లేదు

హిందీ దివస్ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పవన్

## హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు


## బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్.. రైల్ రోకో వాయిదా



2లో..

### బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ప్రకటన రైల్‌రోకో వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి

ఎన్నికల హామీలు అమలు చేయకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇబ్బంది పడుతున్నారు. రాజ్యాంగ సవరణ జరిగితే బీసీలకు రాజకీయంగా హక్కులు లభిస్తాయి. విద్య, ఉద్యోగాల గురించి కూడా ప్రభుత్వం చెప్పాలి. కేంద్రంలో అధికారంలో ఉన్నందున భాజపా అనుకుంటే ఒకే ఒక్క నిమిషంలో రాజ్యాంగ సవరణ చేసి ఇవ్వగలదు.. కానీ ఇవ్వడం లేదు. దోషమంతా కాంగ్రెస్‌పై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారేమో. ప్రజలు గమనిస్తున్నారు



2లో..

### ఢిల్లీలో వరుసగా రెండోరోజూ

## ప్రకంపనలు

ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, గురుగ్రామ్, భివానీ, ఝజ్జర్, బహదూర్‌గఢ్ సహా అనేక నగరాల్లో భూకంప ప్రకంపనలు సంభవించాయి. భూకంపం హర్యానాలోని ఝజ్జర్ కేంద్రంగా భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.1గా నమోదైనట్లు- అధికారులు అంచనా



## భద్రాద్రి ఇవోపై దాడి దుర్మార్గం

### ఘటనపై బిజెపి స్పందించకపోవడం దారుణం: కెటిఆర్

హైదరాబాద్: ఇవోపై దాడిని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఖండించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పురుషోత్తపట్నంలో ఉన్న భద్రాద్రి దేవస్థాన భూముల్లో జరుగుతున్న ఆక్రమణలను, పక్కా భవన నిర్మాణాలను అడ్డుకునేందుకు వెళ్లిన ఆలయ కార్యనిర్వహణ అధికారిణి పైనా, 30 మంది సిబ్బందిపైనా ఆ గ్రామస్తులు మంగళవారం కర్రలతో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. భద్రాద్రి ఆలయ ఈవోపై దాడి జరిగిన ఘటనపై బీజేపీ రాచమంద్రా నోరు తెరవరేం..? అని కేటీఆర్ ప్రశ్నించారు. రాములోరి భూములను ఆక్రమించుకుంటోంటే మాటైనా మాట్లాడరేం? మీ భాగస్వామి ప్రభుత్వం చెరలో ఉన్నాయని వదిలేస్తున్నారా? లేక ఈసారి మొత్తం భద్రాద్రినే గంపగుత్తగా వారి చేతిలో పెడదామనుకుంటున్నారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఓట్ల కోసమే చేసే మీ రామజపాలను, సీట్ల కోసమే వేసే మీ దొంగ నాటకాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. మోదీతో మాట్లాడతారో, మీ దోస్తు దగ్గర మోకరిల్లుతారో మీ ఇష్టం.. భద్రాద్రిని కాపాడండి.. ఆక్రమణల చెర నుంచి విడిపించండి అని కేటీఆర్ పేర్కొన్నారు.



2లో..

### బిసి రిజర్వషన్లతో

## నీకేం సంబంధం

నీవెందుకు రంగులు పూసుకుంటున్నావు

కవిత ప్రకటనలపై పిసిసి చీఫ్ ఎద్దేవా

ఆమె ఉద్యమిస్తే మేం ఆర్డినెన్స్ తెచ్చామా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని ఆమె బీసీ పాట పాడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ అజెండా, రేవంత్ నిబద్ధత అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

# మాదంతా టీమ్ వర్క్

**అంతా కలసి ముందుకు సాగుతున్నాం: భట్టి**



న్యూఢిల్లీ: తెలంగాణలో సమర్థంగా ప్రభుత్వ పనితీరు ఉందని, పథకాల అమలు సాగుతోందని తెలంగాణ డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సిఎం రేవంత్ సహా మంత్రులంతా టీమ్ వర్క్ చేస్తున్నారని అన్నారు. కర్ణాటక తరహాలో తమ ప్రభుత్వంలో పవర్ షేరింగ్ అంటూ ఏమీ లేదని భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసి టీం వర్క్ చేస్తున్నామని చెప్పారు. ఢిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి నేతల మాటలు మితిమీరి పోయాయి. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు.. జనాల్లోకి వెళ్లడం లేదు. రూ. రెండు లక్షలు దాటిన వారికి రుణమాఫీ చేయొద్దన్నది మా ప్రభుత్వ విధాన నిర్ణయం. రేషన్‌కార్డు ఆధారంగానే రుణమాఫీ చేశాం. సన్నం బియ్యం సక్సెస్ అయ్యింది. గతంలా పక్కదారి పట్టడం లేదు. ఉచిత బస్సుకు మహిళల నుంచి మంచి స్పందన ఉంది. మరో 3వేల బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఫోర్త్ సిటీ– పనులు జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తవుతుంది. గాంధీ ఘాట్ వరకు సుందరీకరణ జరిగి తీరుతుంది. దీనికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. రీజినల్ రింగ్ రోడ్డు కూడా వస్తుంది. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చే అవకాశం లేదు. సిగాచీ ప్రమాదంపై విచారణకు ఆదేశించాం. ఇటీ–వల జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కేసీ వేణుగోపాల్ ప్రభుత్వ తీరుపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు' అని భట్టి విక్రమార్క తెలిపారు.

# ఆపరేషన్ సింధూర్‌పై విదేశీ మీడియా దుష్ప్రచారం

## భారత్‌పై పాక్ దాడికి ఒక్క ఆధారమైనా చూపగలరా

## లక్ష్యాలను ఛేదించడంలో భారత్ అసమాన ప్రతిభ

## ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో అజిత్ ధోవల్

చెన్నై,జులై: ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందని విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాక్ దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందనే విషయాన్ని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు. చెన్నైలోని ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో డోభాల్ మాట్లాడుతూ, పాకిస్థాన్ లోపలకు వెళ్లి విజయవంతంగా 9 ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడులు జరిపిందని, ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదని చెప్పారు. ఉగ్రవాదులు ఎక్కడున్నారనే కచ్చితమైన సమాచారంతో ఈ దాడులు జరిపామని చెప్పారు. భారతదేశ ఇంటెలిజెన్స్, కార్యాచరణ కచ్చితత్వాన్ని ఈ మిషన్ చాటిచెప్పిందని అన్నారు. కేవలం 32 నిమిషాల్లో ఈ ఆపరేషన్ పూర్తి చేసినట్టు– చెప్పారు. భారతదేశ వ్యూహాత్మక ఆపరేషన్ విశ్వసనీయతను ప్రశ్నించే వారు భారత్ వైపు నష్టం జరిగిందని చెప్పే ఒక్క ఫోటోనైనా చూపించాలని సవాలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఎలా ధ్వంసం చేసిందనే విషయాలను వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించి దాయాదికి ముచ్చెమటలు పట్టించామని అన్నారు. సోషల్ మీడియాలో విదేశీ వార్తాసంస్థలు ఆపరేషన్ సిందూర్‌పై ప్రచారం చేస్తున్న తప్పుడు కథనాలను డోభాల్ కొట్టిపడేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ అది చేసింది.. ఇది చేసిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసిందని మండిపడ్డారు. ఆ దేశంలో ఉగ్రస్థావరాలు ఎక్కడెక్కడ



ఉన్నాయనే అత్యంత కచ్చితమైన సమాచారంతోనే భారత సైన్యం దాడులు నిర్వహించిందన్నారు. పాకిస్థాన్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి కానీ.. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా లేదని వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై దేశ సైన్యం చిన్నగీత కూడా పడనివ్వలేదని అన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను, యుద్ధ పరిస్థితులను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగానికి అవసరమైన సాధన సంపత్తిని దేశీయంగానే రూపొందిస్తోందని డోభాల్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సుఖోయ్–30 ఎంకేఐ యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి ఆ దేశానికి చెందిన పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయ న్నారు. పాకిస్థాన్ సైన్యం ఢిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన ఫతాహ్–11 బాలిస్టిక్ క్షిపణులను భారత బలగాలు... గగనతల రక్షణ వ్యవస్థ ఎస్–400తో మధ్యలోనే సమర్థమంతంగా పేల్చివేశాయని తెలిపారు.

# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

**హైదరాబాద్:** విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అలా చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు– చేసిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందీ భాషపై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. బలవంతంగా.. రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తుందని ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి.. అయితే, ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. హైదరాబాద్‌లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొని హిందీ దివస్ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. హిందీని ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అని వ్యాఖ్యానించారు.. మన దేశం




వివిధ సంస్కృతులు ఉంటాయి.. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుందన్నారు.. విదేశస్తులు మన భాష నేర్చుకుంటారు.. మనం హిందీ అంటే ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. హిందీ జబర్దస్త్ వస్తువు ఏమీ కాదు.. జర్మనీ, ఇతర భాషలు నేర్చుకుంటున్నాం.. కానీ, హిందీతో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు..? హిందీ నీ ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అన్నారు పవన్ కల్యాణ్.. బెంగాలీ గీతం జాతీయ గీతం అయింది.. అబ్దుల్ కలాం మిస్సైల్ మన్ అయ్యారు.. దక్షిణ భారత దేశస్తుడు చేసిన జెండా భారత జెండా అయింది.. ప్రతీ భాష జీవ భాష.. రాష్ట్ర భాష హిందీ.. రాష్ట్ర భాష హిందీని స్వాగతిస్తున్నారు.. మాతృ భాష మన అమ్మ భాష అయితే.. పెద్దమ్మ భాష హిందీగా అభివర్ణించారు.. హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుందన్నారు పవన్ కల్యాణ్.. ఉర్దూను, పర్షియన్ ను అంగీకరించి.. హిందీని వ్యతిరేకించడం అవివేకం అవుతుందన్నారు.. 31 శాతం సినిమాలు హిందీ లో డబ్ అవుతున్నాయి.. వ్యాపారానికి హిందీ కావాలి.. కానీ, నేర్చుకోవడానికి అభ్యంతరం ఎందుకు? అని నిలదీశారు పవన్ కల్యాణ్.. హిందీలో డబ్ అయిన 31 శాతం సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం తెచ్చిపెడుతున్నాయి. వ్యాపారానికి హిందీ కావాలి కానీ, నేర్చుకోవడానికి ఎందుకు ఇబ్బంది. హిందీ నేర్చుకోవడమంటే మన ఉనికిని కోల్పోవడం కాదు. ఇంకో భాషను అంగీకరించడమంటే ఓడిపోవడం కాదు.. కలిసి ప్రయాణించడం' అని పవన్ కల్యాణ్ అన్నారు. వేడుకల్లో భాగంగా దక్షిణ సంవాదం పేరిట

# స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

**హామీని అమలు చేస్తున్న ప్రభుత్వం మాది: పొన్నం**

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించినట్లు– బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఇచ్చిన హామీ మేరకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని అన్నారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీల నోటి వద్ద ముద్ద లాక్కోవద్దని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. భాజపా బలహీన వర్గాలకు వ్యతిరేకమన్నారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకదాని తర్వాత ఒకటి చేసుకుంటూ వెళ్తున్నాం. కులగణన నుంచి రిజర్వేషన్ల పెంపు వంటివి చట్టం చేసి కేంద్రానికి పంపే వరకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు– డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రివర్గ సహచరులు అందరం కృషి చేశాం. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి 42శాతం రిజర్వేషన్ల వరకు ఎక్కడా కాంగ్రెస్ పార్టీ తగ్గలేదు. కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుంది. ఇప్పటికే పంచాయతీ ఎన్నికలు ఆలస్యమయ్యాయి. ఎవరూ అడ్డుపడొద్దు'అని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

## ఢిల్లీలో వరుసగా రెండోరోజూ ప్రకంపనలు



న్యూఢిల్లీ:ఢిల్లీలో మరోసారి భూకంపం వచ్చింది.శుక్రవారం ఢిల్లీ ఎన్ సీఆర్ లో భూప్రకంపనలు సంభవించాయి. దీంతో జనం ఇండ్లలోంచి బయటికి పరుగులు పెట్టారు. భూకంప హర్యానాలోని ఝజ్జర్ కేంద్రంగా 10 కిలోమీటర్ల లోతులో సంభవించిందని నేషనల్ సెంటర్ ఆఫ్ సిస్మోలజీ (కఈఃహ) తెలిపింది. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు.ఈ వారంలో ఈ ప్రాంతాన్ని తాకిన రెండవ భూకంపం ఇది. గురువారం కూడా దేశ రాజధాని ఢిల్లీలో భూకంపం జనానాలను భయభ్రాంతులకు గురి చేసింది.ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, గురుగ్రామ్, భివానీ, ఝజ్జర్, బహదూర్‌గఢ్ సహా అనేక నగరాల్లో భూకంప ప్రకంపనలు సంభవించాయి. భూకంపం హర్యానాలోని ఝజ్జర్ కేంద్రంగా భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.1గా నమోదైనట్లు– అధికారులు అంచనా వేశారు.

# మరింత ఉన్నతంగా తిరుమల శ్రీవారి సేవ



తిరుమల: సీఎం చంద్ర బాబు ఆదేశాల మేరకు శ్రీవారి సేవను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేం దుకు కృషి చేయాలని టిటిడి ఇవో శ్యామలరావు అన్నారు. శ్రీవారి సేవ స్వచ్ఛంద వ్యవస్థలో తీసుకురానున్న సంస్కరణలపై తితిదే ఈవో శ్యామలరావు సమీక్ష నిర్వహించారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో అధికారులతో సమావేశమయ్యారు. త్వరలో ప్రారంభించనున్న ప్రొఫెషనల్, ఎన్ఆర్ఐ, గ్రూప్ సూపర్‌వైజర్ సేవల కార్యాచరణ పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. ఐఐఎం అహ్మదాబాద్ బృందంతో గ్రూప్ సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఈవో ఆదేశించారు. గ్రూప్ సూపర్‌వైజర్ల కోసం రూపొందించిన అప్లికేషన్‌ను ఐటీ– విభాగం అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్ఆర్ఐ సేవ, ప్రొఫెషనల్ సేవలను కూడా త్వరితగతిన ప్రారంభించాలని, ఎన్ఆర్ఐ సేవలను విస్తరించేందుకు ఏపీ ఎన్ఆర్‌టీ– సంస్థతో సంప్రదింపులు జరపాలని అధికారులను ఈవో ఆదేశించారు. మరోవైపు తిరుమలలో భద్రతా ప్రణాళికలపైనా ఈవో సమీక్ష నిర్వహించారు. భక్తుల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎల్అండ్‌టీ– సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు. భద్రతా వ్యవస్థను మరింత ఆధునికీకరించడంపై ఎల్అండ్‌టీ– ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మరో 40 ఏళ్లకు సరిపడా ప్రణాళికలు రూపొందించాలని వారికి ఈవో సూచించారు.

# బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్.. రైల్ రోకో వాయిదా




రైల్‌రోకో వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఆర్డినెన్స్ తీసుకునిరావడాన్ని తెలంగాణ బీసీ బిడ్డలు, జాగృతి విజయంగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. బీసీ బిల్లును షెడ్యూల్–9లో పెట్టాలి. దీనికోసం బీసీ బిడ్డ, కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలి. ఆర్డినెన్స్ తీసుకొస్తామని చెప్పినందున ఈ వారం రోజులు ప్రభుత్వ కార్యాచరణను గమనిస్తాం. దీనిపై ముందుకెళ్లకపోతే రైల్ రోకో చేపడతాం అని కవిత అన్నారు. అంతకుముందు బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి జాగృతి శ్రేణులతో ర్యాలీగా లోయర్ ట్యాంక్‌బండ్‌కు వెళ్లారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె నివాళుల ర్పించారు. స్థానిక ఎన్నికలకు ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామని అన్నారు. అయితే మాకు కొన్ని అనుమానాలు కూడా ఉన్నాయి. ఆర్డినెన్స్ ఇచ్చి వెంటనే రిజర్వేషన్లు అమలు చేయగలిగితే అధికారంలోకి వచ్చిన 18 నెలలు ఎందుకు ఆగారని అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే అలా చేశారని మేం భావిస్తున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే రిజర్వేషన్ల చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇబ్బంది పడుతున్నారు. రాజ్యాంగ సవరణ జరిగితే బీసీలకు రాజకీయంగా హక్కులు లభిస్తాయి. విద్య, ఉద్యోగాల గురించి కూడా ప్రభుత్వం చెప్పాలి. కేంద్రంలో అధికారంలో ఉన్నందున భాజపా అనుకుంటే ఒకే ఒక్క నిమిషంలో రాజ్యాంగ సవరణ చేసి ఇవ్వగలదు.. కానీ ఇవ్వడం లేదు. దోషమంతా కాంగ్రెస్‌పై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారేమోనని, అయితే దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

# బిసి రిజర్వేషన్లతో నీకేం సంబంధం

హైదరాబాద్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ–పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం వెనక ఖర్గే, రాహుల్‌గాంధీ ఆశయం ఉందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోందని వివరించారు. అయితే బీసీ రిజర్వేషన్లకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. మేం చేసిన దానికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటని, కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఆమె ఉద్యమిస్తే మేం ఆర్డినెన్స్ తెచ్చామా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్లు ఏం



వెలగబెట్టారని ఆమె బీసీ పాట పాడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ అజెండా, రేవంత్ నిబద్ధత అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు కవితకు రాజకీయంగా ఎక్కడా చోటు లేకపోవడంతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు కాంగ్రెస్ మేలు చేస్తే కవిత ఎందుకు రంగులు పులుముకుంటుందని ప్రశ్నించారు. కవితకు, భవితకు సంబంధం లేదని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశం మేరకు రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను వంచించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు తగ్గించిన ఘనత కేసీఆర్ దని అన్నార. కేసీఆర్ కూతురైన కవిత పండుగ చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీని నిలబెట్టు–కుందని చెప్పారు. బీసీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నట్టు–

## టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

తిరుమల: టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు. వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగస్థులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్యమస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు– పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరారు. శ్రీవారి సేవలో నిజమైన భక్తి, నిబద్ధతతో పనిచేసే వారికే అవకాశం కల్పించాలంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# హామీని నిలబెట్టుకున్న నేత రేవంత్ రెడ్డి

ఖమ్మం:బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం ద్వారా సిఎం రేవంత్ రెడ్డి తన మాటను నిలబెట్టుకున్న నాయకుడిగా నిలిచాడని రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి అన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంపై ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని ప్రశంసలతో ముంచెత్తారు. ఇది రాజకీయ నిర్ణయం కాదని, సామాజికంగా గొప్ప మార్పునకు నాంది అని అభివర్ణించారు. అలాగే, ఇవ్వాళ నాకు చాలా గర్వంగా ఉంది. దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోంది.

# యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం

ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ– సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటు–ంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూనివర్శిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. యూనివర్సిటీలపై పెత్తనాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఏబీవీపీ, ఏఎస్ఏ మధ్య ఘర్షణ జరిగినప్పుడు భాజపా నేత రామచందర్‌రావు హెచ్‌సీయూకి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చారు. రోహిత్ వేములతో పాటు మరో నలుగురు విద్యార్థులను యూనివర్సిటీ– నుంచి సస్పెండ్ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్లో ఈఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దళిత, ఆదివాసీలను భాజపా చిన్నచూపు చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం చర్యలను మేధావులు వ్యతిరేకించాలని భట్టి విక్రమార్క అన్నారు. 2017లో హైదరాబాద్ యూనివర్సిటీలో జరిగిన రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని కుదిపేసిందని గుర్తు చేస్తూ.. ఆ ఘటన వెనుక ఉన్న అసలు బాధ్యులను దేశ ప్రజలముందు నిలబడే చర్యనే అతి పెద్ద ప్రశ్నగా ఆయన అభివర్ణించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 2017 లో రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని షేక్ చేసింది. సూసైడ్ లేఖలో రోహిత్ వేముల రాసిన అంశాలను పరిశీలిస్తే, ఎన్నో విషయాలు తెలుస్తాయి. ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాలను అడ్డుకున్న ఏబీవీపీ సుశీల్ కుమార్కు ఢిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు ఇచ్చారు. ఇది దేశంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనించాలని భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థులపై రామచందర్ రావు ఒత్తిడి తెచ్చారని.. వీసీపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తిని బీజేపీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడమంటే, దళితులను ఇబ్బంది పెట్టిన వారికి బహుమతి ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు.





# ఘనంగా బోనాల పండుగ.

**వేగుచుక్క న్యూస్: సారంగాపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామదేవతలకు గంగా జలాభిషేకాలు, బోనాలు, నైవేద్యాలతో భక్తులు మొక్కలు తీర్చుకున్నారు.**



# సురక్షిత ప్రసవాలకు కృషి చేయాలి.

## - డిఎంహెచ్ఓ డా. చంద్రశేఖర్.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, జులై 11**

: ప్రభుత్వ ఆసుపత్రుల్లో సురక్షిత ప్రసవాలకు కృషి చేయాలనీ డిఎంహెచ్ఓ డా. చంద్రశేఖర్ పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో డి.ఎం.హెచ్.ఓ. డా. చంద్రశేఖర్ మాట్లాడుతూ, గర్భ ధారణ సమయ నిర్ణయం, సురక్షిత ప్రసవం గురించి

చేపట్టవలసిన చర్యలు వివరించారు. కుటుంబ నియంత్రణ శాశ్వత పద్ధతులు, తాత్కాలిక పద్ధతుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా.అనురాధ, వైద్యాధికారి డా. సాయి ఈశ్వరితో పాటు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది నయీమ్ ఖాన్, సురేష్, నాగభూషణం, మోనిక, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు..



# ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో విజేతలు వీరే..

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జూలై 11:**

ఉత్కంఠ భరితంగా సాగిన నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో అధ్యక్షునిగా ధన్పాల్ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే మాణిక్ భవన్ పాఠశాల కమిటీ ఛైర్మన్ గా ఇంగు శివప్రసాద్, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ అధ్యక్షుడిగా పాల్తి రవి, వైశ్య భవన్ అధ్యక్షడిగా ఇల్లెందుల సుధాకర్ గెలుపొందారు. జనరల్ ఎన్నికలు తలపించే విధంగా నగరంలో ఇరు వర్గాలు పెద్ద ఎత్తున ప్రచారాలు చేశారు. ఈ నెల 6న పోలింగ్ జరగగా శుక్రవారం ఓట్లను లెక్కించి విజేతలను ప్రకటించిన ఎన్నికల అధికారులు వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

# తెలంగాణ సంస్కృతి నిలువెత్తు రూపం "బోనాల జాతర".

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ.





**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జూలై 11:**

తెలంగాణ సంస్కృతి నిలువెత్తు రూపం "బోనాల జాతర" అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. లక్ష్మి సిల్క్స్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మహాలక్ష్మి అమ్మ వారి బోనాల పండుగ ఊరేగింపు కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా సమాజంలో సౌభాగ్యం, శాంతి, సమృద్ధిని కలగజేయాలనే భావనతో గ్రామదేవతకు బోనాలు చెల్లించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.రాష్ట్ర



వ్యాప్తంగా ఆశడమాసంలో ప్రజలందరు భక్తి శ్రద్దలతో బోనం చేసి అమ్మవారిని కోలిస్తే స్వయంగా అమ్మవారే తమ ఇంటికి వస్తుందని భక్తులందరు నమ్మకంగా భావిస్తారని అన్నారు. అమ్మ దయతో సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు అధిక పంటలు పండాలని, పిల్లజల్లా, గొడ్డు గోదా అన్నింటిని కాపాడాలని అమ్మవారిని పూజించడం జరుగుతుందని అన్నారు.నగర ప్రజలందరు

అష్టఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఆయురారో గ్యాలతో ఉండాలని, ఆ అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. నగరంలోని మహాలక్ష్మినగర్ వాసులు ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా పండుగను నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు.

ఊరేగింపులో పెద్ద ఎత్తున భక్తులు

పాల్గొని, డప్పుల శబ్దంతో, పాటలతో, కోలాటాలతో ప్రదర్శనలు ఇస్తూ సంబరాలను మరింత భక్తిమయంగా, శోభాయమానంగా మార్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ పంచారెడ్డి లావణ్య అండ్ లింగం, లక్ష్మి సిల్క్స్ షాపింగ్ మాల్ అధినేత శీతల్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ, పార్షి రాజు, అల్లాడి రాజు, భోగ గంగాధర్, ఆనంద్, శివునూరి భాస్కర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజినీరింగ్ కాలేజీలకు బిగ్ షాక్




తెలంగాణ: హైకోర్టు ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు షాక్ ఇచ్చింది. ఫీజుల పెంపు పిటిషన్లను కొట్టివేస్తూ.. ఆరు వారాల్లో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించింది. ఫీజుల పెంపులో ఏటా జాప్యంపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది, డిసెంబర్‌లో వచ్చిన ప్రతిపాదనలపై జూన్ వరకు నిర్ణయం తీసుకోకపోవడాన్ని ప్రశ్నించింది. తెలంగాణలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు హైకోర్టు షాక్ ఇచ్చింది. ఫీజులు పెంచాలని దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. ఫీజుల పెంపునకు సంబంధించిన వినతులపై ఫీజుల నియంత్రణ కమిటీ ఆరు వారాల్లో నిర్ణయం తీసుకుని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వం తీసుకునే తుది నిర్ణయంపైనే ఫీజుల పెంపు ఆధారపడి ఉంటుందని హైకోర్టు తేల్చి చెప్పింది. ప్రభుత్వం ఫీజుల పెంపునకు నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ సుమారు 11 ఇంజినీరింగ్ కాలేజీలు గురువారం లంచ్ మోషన్ రూపంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. జస్టిస్ కె.లక్ష్మణ్ ఈ పిటిషన్లపై విచారణ జరిపారు. ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల పెంపునకు సంబంధించి ఏటా జరుగుతున్న జాప్యంపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. విచారణ చేపట్టి మూడేళ్లకోసారి కాలేజీలను పరిశీలించి ఫీజుల పెంపుపై నిర్ణయం తీసుకోలేకపోవడం సరికాదని చెప్పింది. ఫీజుల పెంపు కోసం డిసెంబర్‌లో ప్రతిపాదనలు వస్తే జూన్ వరకు ఎందుకు నిర్ణయం తీసుకోలేదని నిలదీసింది. కమిటీలో 15 మంది సభ్యుల వరకు ఉన్నారని.. అయినా ఇంత జాప్యమెందుకు? అని హైకోర్టు ప్రశ్నించింది. అంతేకాకుండా.. ఫీజులు పెంచాలని ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదు ? కౌన్సెలింగ్ పూర్తయ్యాక పిటిషన్లు వేయడం ఏంటి ? అని కాలేజీలను హైకోర్టు నిలదీసింది.

కాలేజీల తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. డిసెంబర్‌లో ప్రతిపాదనలు పంపగా మార్చిలో కమిటీ సమావేశమై తమ ప్రతిపాదనలను ఆమోదించిందని కోర్టుకు తెలిపారు. అయితే.. ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ కొన్ని కాలేజీలు గత ఏడాది కంటే సుమారు 70 నుంచి 90 శాతం వరకు ఫీజుల పెంపు కోరుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, ప్రైవేటు కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేస్తూ ఫీజుల విషయంలో ఆరు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఈ తీర్పు విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రస్తుతానికి కొంత ఊరటనిచ్చింది, అయితే ఫీజుల పెంపుపై తుది నిర్ణయం ఇంకా ప్రభుత్వం చేతుల్లోనే ఉండటం గమనార్హం.

# ముగ్గురు కొడుకులున్నా.. నడిరోడ్డు మీద కన్నతల్లి..



మహబూబాబాద్: జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ముగ్గురు కుమారులు 78 ఏళ్ల వృద్ధ తల్లిని పట్టించుకో కుండా, ఆమెను రైతు వేదికలో వదిలివేశారు. కనీసం దుప్పటి కూడా కప్పకుండా వదిలేయడంతో చలికి వణుకుతూ, ఆకలితో అలమటించింది. స్థానికుల ఫిర్యాదుతో పోలీసులు ఆమెకు ఆశ్రయం కల్పించారు. ఈ ఘటనపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందిస్తూ.. కన్నతల్లికి ఇదేనా మనం ఇచ్చే గౌరవం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దారుణ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.

నవ మాసాలు బిడ్డను కడుపులో కంటికి రెప్పలా మోసి.. పురిటి నొప్పులను ఆనందంగా భరిస్తూ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి.. తన శక్తినంతా ధారపోసి ఆ బిడ్డను అల్లారుముద్దుగా పెంచి పెద్ద చేస్తుంది. వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దడం కోసం తన జీవితాన్ని త్యాగం చేస్తుంది. బిడ్డ కోసం ప్రాణాలివ్వడానికి సైతం వెనకాడని తల్లి.. వారి నుంచి ఏం ఆశిస్తుంది. ముసలితనంలో తనకు తోడుగా ఉండి.. కడుపుకు పట్టెడన్నం.. మనసుకు నాలుగు మాటలు మాట్లాడితే చాలని భావిస్తుంది. కానీ చాలా మంది బిడ్డలు తల్లిదండ్రులు తమ కోసం చేసిన త్యాగాలను మర్చిపోయి.. వృద్ధాప్యంలో వారిని దిక్కుమొక్కులేని వారిగా నడి రోడ్డు మీద వదిలేసి.. చేతులు దులుపుకుంటుంటారు.


తాజాగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం భూపతి పేట గ్రామానికి చెందిన ఓ అభాగ్యురాలికి ఇదే పరిస్థితి కల్పించారు ఆమె బిడ్డలు. కన్నతల్లికి పట్టెడన్నం పెట్టడానికి ఆమె కొడుకులకు చేతులు రాలేదు. తమకు బరువుగా మారిన 78 ఏళ్ల కన్నతల్లిని వదిలించుకోవడం కోసం ఆ కుమారులు కర్కశంగా ప్రవర్తించారు. కనీసం ఆమె ఒంటి మీద సరైన బట్టలు కూడా వేయకుండా.. ఓ పల్చని దుప్పటి కప్పి.. రైతు వేదికలో వదిలేసి చేతులు దులుపుకున్నారు.

# తండ్రి కోసం చిన్నారుల కన్నీటి వేదన



హనుమకొండ: కరోనా మహమ్మారి హనుమకొండ లోని తీగల సాంబమూర్తి కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేసింది. ఎలక్ట్రీషియన్‌గా పనిచేసే సాంబమూర్తి ఊపిరితిత్తుల సమస్యతో నాలుగేళ్లుగా ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్‌పై జీవిస్తున్నారు. భార్య సంధ్య కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. రూ. 80 వేల కరెంటు బిల్లు బకాయి పడటంతో విద్యుత్ కనెక్షన్ తొలగిస్తామని అధికారులు తెలిపారు. దీంతో 'కరెంటు తీసేస్తే మా నాన్న ప్రాణం పోతుంది' అంటూ చిన్నారులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని కోరుతున్నారు.


చక్కని ఇల్లాల్లు, రత్నాల్లాంటి ఇద్దరు పిల్లలు. ఆనందంగా సాగిపోతున్న జీవితం. అంతా బాగుంది అనుకునేలోపు.. కరోనా మహమ్మారి ఆ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసింది. ఇంటి పెద్దను తీవ్ర అనారోగ్యం పాలయ్యేలా చేసింది. ప్రతిక్షణం మృత్యువుతో పోరాడుతూ.. దినదిన గండంగా బతుకీడ్చే దుస్థితికి తీసుకొచ్చింది. అడిగింది కాదనకుండా అన్నీ ఇచ్చే తండ్రి అలా అచేచనంగా పడి ఉండటంతో ఇద్దరు చిన్నారులకు కన్నీరే మిగిలింది. అప్పటి వరకు గడపదాటిని ఆ ఇల్లాలు కూలీకి వెళ్లే పరిస్థితి వచ్చింది. నిజంగా వారి వేదన అంతులేనిది, ఆ హృదయవిదారక దృశ్యం చూసేవారిని కదిలిస్తోంది. హనుమకొండలోని దర్గా కాజీపేటకు చెందిన 37 ఏళ్ల తీగల సాంబమూర్తి గతంలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ తన భార్య సంధ్య, కుమార్తె రిషిక, కుమారుడు ప్రణయ్‌లను సంతోషంగా పోషించుకునే వారు. కానీ 2021లో అతడిని కరోనా సోకగా.. ఆసుపత్రుల్లో చికిత్స కోసం ఉన్నదంతా ఖర్చుపెట్టి ప్రాణాలతో బయటపడ్డాడు. కానీ వైరస్ అతడి ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో శ్వాస తీసుకోవడం అత్యంత కష్టంగా మారింది. ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్‌పైనే జీవించగలరని తేల్చి చెప్పడంతో.. గత నాలుగేళ్లుగా సాంబమూర్తి మంచానికే పరిమితమై జీవనపోరాటం చేస్తున్నా రు. సాంబమూర్తి వైద్య ఖర్చులు, కుటుంబ అవసరాలు భారంగా మారాయి. ఆయన భార్య సంధ్య వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీలో రోజువారీ కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. వచ్చిన కొద్దిపాటి ఆదాయం కుటుంబ పోషణకు, సాంబమూర్తి మందులకే సరిపోవడంతో గత సుమారు రెండేళ్లుగా కరెంటు బిల్లులు చెల్లించలేకపోతున్నారు. ఇప్పటికే రూ. 80 వేల వరకు బిల్లులు బకాయిపడ్డారు. మానవతా దృక్పథంతో విద్యుత్తు శాఖ ఉద్యోగు లు ఇన్నాళ్లూ గడువు ఇస్తూ వచ్చారు. అయితే, ఇప్పుడు బిల్లు కట్టకపోతే కరెంటు కనెక్షన్ తొలగించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. 'కరెంటు తీసేస్తే మా నాన్న ఊపిరి ఆగిపోతుంది. బిల్లు కట్టే పరిస్థితి మాకు లేదు' అని చిన్నారులు కన్నీళ్లతో వేడుకుంటున్నారు. వారి తండ్రికి ఊపిరి పోసి, తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని, దాతలను వేడుకుంటున్నారు. సాయం చేయదల చిన వారు ఫోన్ నంబరు 73961 74727లో సంప్రదించాలని ఆ కుటుంబం విజ్ఞప్తి చేస్తోంది.




## 'కొత్తపల్లిలో ఒకప్పుడు' ట్రైలర్ విడుదల

'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' బాంటి విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన నిర్మాత ప్రవీణ పరుచూరి.. ఇప్పుడు 'కొత్తపల్లిలో ఒకప్పుడు' అనే సినిమాతో, దర్శకురాలిగా, పరిచయం అవుతున్నారు. రవీంద్ర విజయ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి రానా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా జులై 18న ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్రబృందం - ట్రైలర్ విడుదల చేసింది. ఇది ఊహించని ట్విస్ట్ లతో.. నాన్ స్టాప్ కామెడితో ఆకట్టుకుంది. ఇందులో రామకృష్ణ అనే యువకుడు ఒక చిన్న పట్టణంలో డ్యాన్స్ స్టూడియో నడుపుతుంటాడు. అతను సావిత్రిని ప్రేమిస్తుంటాడు, ఆమె కూడా అతని భావాలకు స్పందిస్తున్నట్లు- కనిపిస్తుంది. ఓ రోజు సావిత్రి అతన్ని గడ్డివాము వద్ద కలవమని అడుగుతుంది. ఆనందంగా వెళ్లిన రామకృష్ణ జీవితంలో అప్పటి నుంచి భారీ మలుపు తిరుగుతుంది. ఇది కేవలం ప్రేమకథ మాత్రమే కాకుండా, ఒక అనూహ్యమైన మిస్టరీ, దైవిక సంబంధాల నడుమ నడిచే కథ గా మారుతుంది. ఇక మనోజ్ చంద్ర, మోనికా ప్రధాన పాత్రల్లో నటిస్తూ తమ పాత్రలకు స్వచ్ఛమైన అమాయకత్వాన్ని తీసుకొచ్చారు. రవీంద్ర విజయ్ కూడా తన పాత్ర ద్వారా బలమైన ప్రభావాన్ని చూపిస్తున్నారు. మొత్తానికి 'కొత్తపల్లిలో ఒకప్పుడు' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించడంలో సఫలమైంది. ఈ సినిమా జులై 18 న విడుదలకు సిద్ధమవుతుంది.






# బాహుబలి విడుదలై పదేళ్లు పూర్తి

## రాజాసాబ్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన క్లాసిక్ మూవీ 'బాహుబలి' మొదటి భాగం విడుదలై పది సంవత్సరాలు పూర్తయింది. ఈ సందర్భంగా అభిమానులే కాకుండా, చిత్ర బృందమంతా పాత జ్ఞాపకాల్లోకి వెళ్ళిపోయారు. అదే సమయంలో ప్రభాస్ మరోసారి వార్తల్లోకి ఎక్కాడు. అది కూడా ఈసారి తన స్టైలిష్ లుక్ తో. ప్రస్తుతం ప్రభాస్, డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ది రాజా సాబ్' షూటింగ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాతో మొదటి నుంచి సంబంధం ఉన్న మాస్ ప్రొడ్యూసర్ ఎస్.కె.ఎన్ తాజాగా సెట్స్ నుంచి ఓ ఫోటోను షేర్ చేయగా, అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫోటోలో ప్రభాస్ కనిపించిన విధానం అభిమానుల మన్ననలు పొందుతోంది. స్టైలిష్ గా ఓ వింటేజ్ లుక్‌లో - ఓపెన్ షర్ట్, కూల్ గ్లాసెస్, లైట్ బీట్ క్రాఫ్ట్ లుక్ లో కనిపించిన ప్రభాస్ యూత్‌ఫుల్ ఎనర్జీకి ప్రతీకగా నిలిచాడు. చాలాకాలం తర్వాత ప్రభాస్‌ను ఇలాంటి మాస్ క్లాస్ లుక్‌లో చూసిన అభిమానులు తెగ సంబరపడిపోతున్నారు. ఇదే సందర్భంగా ఎస్‌కెఎన్ చేసిన వ్యాఖ్యలు కూడా ఫ్యాన్స్‌ను ఉత్సాహపరిచాయి. 'ఇది కేవలం ఓ బర్త్‌డే మూమెంట్ మాత్రమే కాదు, రాబోయే విజయం కోసం మొదటి సూచన కూడా..! ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ సన్నివేశాలు మెస్మరైజ్ చేస్తాయనడం గ్యారంటీ-' అంటూ తెలిపాడు. బాహుబలి పదేళ్లు పూర్తి చేసుకున్న స్పెషల్ రోజున ఇలా ప్రభాస్ నుంచి వచ్చిన తాజా లుక్ అభిమానులకు డబుల్ ట్రీట్ ఇచ్చిందని చెప్పొచ్చు.

# కార్తీ కొత్త సినిమా మార్షల్



తమిళ హీరో కార్తీ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. విభిన్న కథలతో సినిమాలు చేస్తూ తనకంటూ సెపరేట్ గుర్తింపు తెచ్చుకున్నాడు. అటు తమిళ్ తో పాటు ఇటు తెలుగులోను కార్తీ సినిమాలకు మంచి డిమాండ్ ఉంది. కార్తీ నటించిన యుగానికి ఒక్కడు, ఖైదీ, ఊపిరి, ఆవారా, ఖాకి, సర్దార్ వంటి సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచాయి. కార్తీ సినిమా అంటే మినిమం గ్యారెంటీ- అనే అభిప్రాయం సినిమా ప్రేక్షకుల్లో ఉంది. ప్రస్తుతం సర్దార్ కు సీక్వేల్ సర్దార్ 2 తో పాటు- మరో సూపర్ హిట్ ఖైదీ కి సీక్వెల్ ఖైది 2లో నటిస్తున్నాడు కార్తీ. ఇక ఇప్పుడు మరో సినిమా చేస్తున్నాడు. కార్తీ కెరీర్ లో 29వ సినిమాగా వస్తున్న ఈ సినిమాకు 'మార్షల్' అనే టైటిల్ ను ఫిక్స్ చేస్తూ అఫీషియల్ పోస్టర్ ను రిలీజ్ చేసారు మేకర్స్. నేడు చెన్నైలో పూజా కార్యక్రమాలతో మొదలైన ఈ సినిమాకు కోలీవుడ్ సూపర్ హిట్ సినిమా తనక్కారన్ డైరెక్ట్ చేసిన యంగ్ దర్శకుడు 'తమిళ' దర్శకత్వం వహిస్తున్నాడు. యంగ్ సెన్సషన్ సాయి అభ్యంకర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా భారీ బడ్జెట్‌తో నిర్మించాలని ఎ÷-లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా కథ రామేశ్వరం నేపథ్యంలో సాగుతుండడం మెజారిటి పోర్షన్ సముద్రం లొకేషన్స్ షూట్ చేయాల్సి ఉందట. అత్యంత భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న మార్షల్ సినిమాను డ్రీమ్ వారియర్ పిచర్స్ బ్యానర్ పై ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు.



## పూజను వెన్నాడుతున్న డిజాస్టర్స్


మూవీలో హీరోయిన్ ఛాన్స్ మిస్ ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ పూజా హెగ్డే. దక్షిణాదిలోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఈ అమ్మడు అదరగొట్టింది. ఇండస్ట్రీలో అత్యధిక రెమ్యునరేషన్ అందుకొనే హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన ఈ ముద్దుగుమ్మ తన అందం, అభినయంతో ఎంతగానో మెప్పించింది. అరవింద సమేత వీర రాఘవ, మహర్షి, గద్దలకొండ గణేష్, హౌస్‌ఫుల్ 4, అల వైకుంఠపురంలో, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ సినిమాలతో వరుస సక్సెస్ సాధించిన పూజా హెగ్డే ఆ తర్వాత మాత్రం హిట్ కోసం ఎంతో ఎదురు చూసింది. రాధే శ్యామ్ , బీస్ట్, ఆచార్య, సర్కస్, కిసి కా భాయ్, కిసి కీ జాన్, దేవా, రెట్రో సినిమాలు వరుసగా ఫ్లాప్ అయ్యాయి. ఇటీ-వల వచ్చిన రెట్రో చిత్రంలో డీ గ్లామరైజ్డ్ పాత్ర పోషించగా, దీనిపై కూడా ఎన్నో ఆశలు పెట్టు-కుంది. కాని అది కూడా అభిమానులకు నిరాశను మిగిల్చింది.

తాజాగా ఆమెకు దక్కాల్సిన ఓ క్రేజీ కోలీవుడ్ ఆఫర్ మిస్ అయినట్టు- తెలుస్తుంది. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, విగ్నేష్ రాజా దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాలో పూజా హెగ్డేను హీరోయిన్‌గా తీసుకునే యోచనలో ఉండగా, చివరికి ఆమె స్థానంలో మలయాళ బ్యూటీ- మమితా బైజును ఫైనల్ చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. మమితా బైజు, 'ప్రేమలు' సినిమా ద్వారా ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది. తాజాగా దళపతి విజయ్, సూర్య వంటి టాప్ హీరోల ప్రాజెక్టుల్లో అవకాశాలు దక్కించుకుంటూ, దక్షిణాది చిత్ర పరిశ్రమలో దూసుకుపోతుంది. ఇప్పుడు ధనుష్ సినిమా అవకాశం దక్కడంతో ఆమె కెరీర్ దూసుకుపోయే ఛాన్స్‌లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో పూజా హెగ్డే నటించిన చిత్రాలు వరుసగా ఫ్లాప్ అవ్వడంతో ఆమె మార్కెట్‌లో కొంత వెనుకబడినట్లు తెలుస్తోంది. అయితే ఇది తాత్కాలిక మేనని, ఆమె బౌన్స్ బ్యాక్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అభిమానులు నమ్ముతున్నారు.అ యితే ఈ ఒక్క సినిమా మిస్ అయినా, పూజా చేతిలో ప్రస్తుతం రజనీకాంత్, విజయ్, రాఘవ లారెన్స్ లాంటి స్టార్ హీరోలతో భారీ ప్రాజెక్టులు చేస్తుంది. ప్రస్తుతం షూటింగ్‌లతో బిజీగా ఉన్న పూజా, త్వరలోనే మళ్లీ ఫాంలోకి వస్తారని సినీ వర్గాలు

## విజయ్ సేతుపతి..మూవీ తెలుగులో సార్ మేడమ్




మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, నేషనల్ అవార్డు విన్నర్ నటి నిత్యా మీనన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తలైవన్ తలైవి'. ఈ సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ఇప్పటికే తమిళంలో టీజర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను తెలుగులో సార్‌మేడమ్ పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు. ఫుడ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు- తెలుస్తుంది. ఈ టీజర్‌లో విజయ్ సేతుపతి, నిత్యా మీనన్ మధ్య ఉండే కెమిస్ట్రీని చూపించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో యోగిబాబు




# రామయణంలో బిగ్ బి అమితాబ్ వాయిస్ ?

ప్రతిష్ఠాత్మకంగా రానున్న 'రామాయణ' సినిమాకు సంబంధించిన వీడియో ఇటీవల విడుదలైన విషయం తెలిసిందే. ఇందులో నటీనటుల వివరాలు ప్రకటించిన దగ్గరనుంచి సినీ ప్రముఖులు వారి అభిప్రాయాలను తెలుపుతున్నారు. మరోవైపు, ఈ భారీ ప్రాజెక్టులో బాలీవుడ్ అగ్ర నటుడు అమితాబ్ బచ్చన్ కూడా భాగమైనట్లు- తెలుస్తోంది. దీనిపై కథనాలు వెలువడుతున్నాయి. ఇటీవల రూపొందిన 'కల్కి 2998 ఏడీ'లో అశ్వత్థామ పాత్రలో అద్భుతమైన నటనతో ఆశ్చర్యపరిచారు బిగ్ బీ. ఇప్పుడాయన 'రామాయణ'లోనూ భాగం కానున్నట్లు- సమాచారం. ఇందులో జటాయువు పాత్రకు అమితాబ్ వాయిస్‌ఓవర్ ఇవ్వనున్నట్లు- టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇందులో రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు. దీనిపై బాలీవుడ్ నటు-డు, చిత్ర నిర్మాత రాజ్ బి శెట్టి తన అభిప్రాయాన్ని తెలిపారు. యశ్ ఎంపికపై రాజ్ తన ఇన్‌స్టాలో స్పందించారు. మొదటిసారి ఒక విలన్‌ను కూడా అందరూ మెచ్చుకుంటు-న్నారని అన్నారు. యశ్ ఆ పాత్రలో వందశాతం న్యాయం చేస్తారని తెలిపారు. మనమంతా అతడి కోసం ఎదురుచూడాలని పోస్ట్ పెట్టారు. దీనిపై యశ్ స్పందించారు. 'ధన్యవాదాలు సర్. రామాయణం.. అన్ని భావాలకు అతీతమైన కావ్యం' అని రిప్లై పెట్టారు. ఈ సినిమాలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా దీని గ్లింప్స్ విడుదలైన నేపథ్యంలో రణ్‌బీర్ ఎంపికపై గతంలో ఈ సినిమా క్యాస్టింగ్ డైరెక్టర్ ముఖేశ్ చేసిన వ్యాఖ్యలు మరోసారి వైరల్‌గా మారాయి. 'రాముడి పాత్ర పోషించాల్సినవారికి ఉండాల్సిన ప్రధాన లక్షణం ప్రశాంతత. రణ్‌బీర్ ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటారు. అందుకే నితేశ్ తివారీ అందరికంటే అతడిని ముందుగా ఎంపిక చేశారు. రాముడిగా రణ్‌బీర్ ఎంపిక సరైనదని సినిమా చూశాక ప్రేక్షకులకు కచ్చితంగా అర్థమవుతుంది. నటనలో ఆయనతో ఎవరూ పోటీ- పడలేరు. సినిమా జయాపజయాలతో సంబంధం లేకుండా ఎప్పుడూ ఒకేలా ఉంటాడు' అంటూ రణ్‌బీర్‌పై ముఖేశ్ ప్రశంసలు కురిపించారు. ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్ కనిపించనున్నారు. రావణుడి సతీమణి మండోదరి పాత్రలో కాజల్ నటించే అవకాశం ఉందని సమాచారం. రెండు భాగాలుగా ఇది రానుంది. మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానుంది. సుమారు రూ.1600 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమా సిద్ధమవుతున్నట్లు ప్రచారం సాగుతోంది.

